


## చిరుధాన్యాలతో ఆరోగ్యకరమైన ఆహారం

యువత పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని, చిరుధాన్యాలతో సమాజానికి ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు అందించాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య కె.పద్మరాజు అన్నారు.

10లో



## రత్నగిరిపై ప్రగతి సిరులు

సత్యదేవుని సన్నిధిలో కీలక మార్పులకు 2023 సాక్షీభూతంగా నిలిచింది. ఆధ్యాత్మికంగా, నిర్మాణాల పరంగా చరిత్రలో నిలిచిపోయే మార్పులకు ఈ సంవత్సరమే శ్రీకారం చుట్టారు.

## డెల్టాలకు నీరు విడుదల



ధవళేశ్వరం: కాటన్ బ్యారేజీ నుంచి శనివారం 12,300 క్యూసెక్కుల గోదావరి నీటిని డెల్టాలకు విడుదల చేశారు. ఇందులో తూర్పు డెల్టాకు 3,800, మధ్య డెల్టాకు 2,500, పశ్చిమడెల్టాకు 6,000 క్యూసెక్కుల చొప్పున వదిలారు. బ్యారేజీ వద్ద నీటిమట్టం 10.90 అడుగులుగా కొనసాగుతోంది.


# ప్రజారోగ్యానికి అగ్రాసనం

- ప్రజారోగ్య రక్షణే లక్ష్యంగా ప్రభుత్వ అడుగులు
- రేపటి నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష 2.0
- అందుబాటులో రూ.25 లక్షల హెల్త్ కార్డు

రాజమహేంద్రవరం రూరల్/కంబాలచెరువు(రాజమహేంద్రవరం) : ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ఆవిష్కరణకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రజారోగ్య రక్షణకు పెద్దపీట వేస్తోంది. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌లో భాగంగా కుగ్రామాలకు సైతం వైద్యసేవలను చేరువ చేసింది. జగనన్న ఆరోగ్య సురక్ష పథకం కింద క్షేత్రస్థాయిలో వ్యాధిగ్రస్తులను గుర్తించి, ఉచితంగా మందులు పంపిణీ చేస్తోంది. అవసరమైన వారికి అత్యాధునిక ఆస్పత్రుల్లో శస్త్రచికిత్సలు చేయిస్తోంది. ఈ క్రమంలోనే ఆరోగ్యశ్రీ పరిమితిని విప్లవాత్మకంగా రూ.25 లక్షలకు పెంచింది. పేదలు కూడా ధైర్యంగా కార్పొరేట్ వైద్యం పొందేలా భరోసా కల్పించింది.



జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు (ఫైల్)



442

### ఆరోగ్యశ్రీ పరిమితి ఐదు రెట్లు పెంపు

పేద, మధ్యతరగతి ప్రజలపై రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాదీ వరుసగా ఆరోగ్య వరాలు కురిపించింది. జగనన్న ఆరోగ్య సురక్ష నినాదంతో ప్రజలకు వైద్యాన్ని చేరువచేయడమే కాకుండా వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకంలో చికిత్సలను 3,257కు విస్తరించింది. అలాగే, ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచింది. ఈ మేరకు కొత్త ఫీచర్లతో కూడిన ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేస్తోంది. ఇప్పటికే అమలులో ఉన్న ఫ్యామిలీ డాక్టర్ విధానంతో గ్రామీణ ప్రాంతాల్లో సైతం వైద్య సేవలు అందిస్తోంది. ప్రభుత్వం చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమాలపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

### వైద్య శిబిరాలు

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకంలో భాగంగా సెప్టెంబర్ 30 నుంచి 45 రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా



వైఎస్సార్ ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డు అందజేస్తున్న కలెక్టర్ మాధవీలత (ఫైల్)

### వేగవంతంగా కార్డుల పంపిణీ



అర్హులందరికీ ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులు అందేలా చర్యలు చేపట్టాం. ప్రత్యేక శిబిరాల ద్వారా ఆ ప్రక్రియ పూర్తి చేస్తున్నాం. కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ ద్వారా నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ ఏడాది ఆరోగ్యశ్రీ కార్డు చికిత్స పరిమితిని రూ.25 లక్షల వరకూ పెంచారు. జిల్లా వ్యాప్తంగా వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య చికిత్సలు అందిస్తున్నాం. అవసరమైన అన్ని వైద్య సౌకర్యాలు కల్పిస్తున్నాం.

– డాక్టర్ ప్రియాంక, జిల్లా ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్

మొత్తం 442 వైద్య శిబిరాలు నిర్వహించారు. బీపీ, షుగర్‌తో పాటు కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి శస్త్రచికిత్సలు చేయించారు. ఈ క్రమంలోనే ఆరోగ్యశ్రీ సేవలతో రూపొందించిన 5,30,050 స్మార్ట్ కార్డులు ముమ్మరంగా పంపిణీ చేస్తున్నారు. ఈ ఏడాది జిల్లాలోని 79 ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రుల ద్వారా 1,26,231 మందికి ఉచిత వైద్య సేవలు అందించారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.248.48 కోట్లు వెచ్చించింది. అలాగే, పీహెచ్‌సీలు 24 గంటలూ పని చేసేలా ఆదేశాలు జారీ చేసింది. ప్రజలకు వైద్యసేవలు మరింత చేరువ చేయాలన్న ఏకైక లక్ష్యంతో వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేసి, సొంత భవనాల నిర్మాణం చేపడుతోంది.

### 2 నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష 2.0

జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 పేరుతో జనవరి రెండో తేదీ నుంచి వైద్య శిబిరాల నిర్వహణకు కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత ఆధ్వర్యాన జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.వెంకటేశ్వరరావు ఏర్పాట్లు పూర్తి చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మంగళ, శుక్రవారాల్లోనూ, అర్బన్‌లో బుధవారం వైద్య శిబిరాలు నిర్వహిస్తారు. దీనిపై ఇప్పటికే ఏఎన్‌ఎం, ఆశా కార్యకర్తలు, వలంటీర్ల ద్వారా అవగాహన కల్పించారు.

### జిల్లా సమాచారం

| | |
|---|---|
| జిల్లా బోధనాసుపత్రి | 1 |
| ఏరియా వైద్యశాలలు | 1 |
| సీహెచ్‌సీలు | 5 |
| అర్బన్ హెల్త్ సెంటర్లు | 15 |
| పీహెచ్‌సీలు | 41 |
| వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు | 368 |

### జగనన్న ఆరోగ్య సురక్ష వివరాలు

| | |
|---|---|
| మొత్తం ఆరోగ్య శిబిరాలు | 442 |
| వైద్యం సేవలందుకున్న వారు | 2,31,224 |
| ఇతర ఆస్పత్రులకు రిఫర్ చేసినవారు | 6,816 |
| ఆస్పత్రులకు వెళ్లి చికిత్స చేయించుకున్నవారు | 4552 |
| కంటి పరీక్షలు చేయించుకున్నవారు | 38,158 |

### కంటి ఆపరేషన్ చేశారు



జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకున్నాను. ఆపరేషన్ పడుతుందని వైద్యులు చెప్పారు. ఆపరేషన్ తర్వాత కంటి చూపు సమస్య లేదు. ఇటువంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసిన సీఎం జగన్‌కు కృతజ్ఞతలు.

– గోలు సత్యవతి, శాటిలైట్ సిటీ

### బీపీ, షుగర్‌కు మందులు తీసుకున్నా..



సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ముందుగా 104, ఆ తరువాత ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం, జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల ద్వారా బీపీ, షుగరు పరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులు పొందుతున్నారు.

– పాలిక గంగమ్మ, శాటిలైట్ సిటీ

### పేదల చెంతకే వైద్యం



కార్పొరేట్ ఆస్పత్రుల చుట్టూ తిరిగి అప్పుల పాలు కాకుండా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్యానికి పెద్దపీట వేశారు. ఫ్యామిలీ డాక్టర్ విధానం, జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల ద్వారా పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించి, మందులు పంపిణీ చేస్తున్నారు. – నీలం చంద్రశేఖర్, రాజవోలు

### 2 నుంచి రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష



జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమం జనవరి 2 నుంచి ప్రారంభమవుతుంది. ఇప్పటి వరకూ జగనన్న ఆరోగ్య సురక్షలో కంటి వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించాం. అర్బన్, రూరల్ ఏరియాల్లో శిబిరాలు నిర్వహించి ప్రతి వ్యక్తికి వారికి అవసరమైన వైద్య చికిత్సలు అందించాం. అలాగే జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడతను కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నాం.

– డాక్టర్ లావణ్య, కంటి వెలుగు జిల్లా ప్రోగ్రాం మేనేజర్

## న్యూస్‌రీల్

### 2 నుంచి గాలికుంటు టీకాల కార్యక్రమం



టీకాల కార్యక్రమ ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ మాధవీలత

సీటీఆర్ఐ (రాజమహేంద్రవరం): జాతీయ సామూహిక గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని కలెక్టర్ మాధవీలత అధికారులను ఆదేశించారు. తన కార్యాలయంలో శనివారం టీకాల ప్రచార కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2024 జనవరి 2 నుంచి నెల రోజుల పాటు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. దీనిపై పశుసంవర్ధకశాఖ సిబ్బంది క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. జిల్లాలోని 2,36,700 ఆవులు, గేదెలకు నిబంధనల ప్రకారం టీకాలు వేయాలని తెలియజేశారు. సామూహిక టీకాల కార్యక్రమాన్ని ప్రతి ఆర్బీకే స్థాయిలో నిర్వహించాలని, అందుకోసం కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. జిల్లాలో పశువులకు వేసిన టీకాల వివరాలు భారత్ పశుధన్ యాప్‌లో ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలన్నారు. జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ ఎస్‌జీటీ సత్య గోవింద్ పాల్గొన్నారు.

### నేడు రాష్ట్రస్థాయి ఎడ్ల పరుగు పోటీలు



వివిధ జిల్లాల నుంచి పోటీల్లో పాల్గొననున్న ఎడ్లు, బండ్లు

రంగంపేట: రంగంపేట మండలం వడిశలేరులో ఆదివారం రాష్ట్రస్థాయి ఎడ్లబండ్ల పరుగు పోటీలు నిర్వహిస్తున్నట్టు పోటీల ఆర్గనైజర్లు కూటి కోటేశ్వరరావు, బొప్పన బ్రహ్మాజీరావులు తెలిపారు. శనివారం వారిక్కడ మీడియాతో మాట్లాడుతూ గన్ని సత్యనారాయణ మూర్తి పేరిట ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. గన్ని వ్యవసాయ క్షేత్రంలో జరిగే పోటీల్లో సీనియర్, జూనియర్ విభాగాలలో 1600, 1000 మీటర్ల ఎడ్లబండ్ల పరుగు పోటీలు ఉంటాయన్నారు. విజేతలకు బుల్లెట్, ఎలక్ట్రికల్ బైకులు బహుమతులుగా అందిస్తామన్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి పోటీలకు భారీగా పోటీదారులు హాజరవుతారన్నారు. ఇప్పటికే పలు జిల్లాల నుంచి ఎడ్లు, బండ్లు చేరుకున్నాయన్నారు. ఉదయం 7 గంటలకు పోటీలు ప్రారంభం అవుతాయన్నారు. పోటీలకు జీఎస్ఎల్ మెడికల్ కళాశాల చైర్మన్ డాక్టర్ గన్ని భాస్కరరావు స్పాన్సర్‌గా వ్యవహరిస్తున్నారని వివరించారు.

### న్యూ ఇయర్ గుబాళింపు



పువ్వుల మార్కెట్‌లో కొనుగోళ్ల సందడి

కడియం: కడియపులంకలోని అంతర్రాష్ట్ర పూల మార్కెట్ న్యూ ఇయర్ శోభ సంతరించుకుంది. కొత్త సంవత్సర వేడుకల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో జరిగే అలంకరణలకు ఇక్కడి నుంచే పువ్వులు తరలివెళుతున్నాయి. ఈ నేపథ్యంలో పువ్వుల ఎగుమతులు ఊపందుకున్నాయి. స్థానికంగా కూడా పువ్వుల దిగుబడులు అందుబాటులోకి వస్తున్నాయని రైతులు తెలిపారు. శనివారం కడియపులంక మార్కెట్‌లో చామంతి రూ.80 నుంచి 150 వరకు, లిల్లీలు రూ.120, కాగడాలు రూ.800, జాజులు రూ.1200, స్టార్ గులాబీలు రూ.150, బంతి రూ.60, కనకాంబరం బారు రూ.250 ధర పలికాయి.

## న్యూ ఇయర్ వేళ హద్దులు మీరితే ఖబడ్దార్

జిల్లా ఎస్పీ జగదీష్ హెచ్చరిక



జిల్లా ఎస్పీ పి.జగదీష్

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): కొత్త సంవత్సర వేడుకల సందర్భంగా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ జగదీష్ హెచ్చరించారు. ఆయన శనివారం పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. ఆదివారం రాత్రి ప్రతి సెంటర్లలో పోలీసు బృందాలు తనిఖీలు నిర్వహిస్తాయన్నారు. నిబంధనలు మీరితే వాహనం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేస్తామన్నారు. లౌడ్ స్పీకర్లు, మ్యూజిక్ సిస్టంలు వాడితే తప్పనిసరిగా సంబంధిత పోలీస్ అధికారుల నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. రాత్రి 10 గంటల నుంచి ఒంటి గంట వరకు మాత్రమే వేడుకలకు అనుమతిస్తామన్నారు. పేలుడు పదార్థాలు, ఫైర్ ఐటెమ్స్ ఉపయోగించరాదన్నారు. పబ్లిక్ ప్రదేశాలలో మద్యం సేవించడం. తాగి నడపడం, పేకాట ఆడటం వంటివి చేస్తే కఠిన చర్యలుంటాయన్నారు. మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదన్నారు. అన్ని కూడళ్ల సీసీ కెమేరా ద్వారా పోలీస్ కమాండ్ కంట్రోల్ నుంచి గుర్తిస్తామన్నారు. సైలెన్సర్ తీసి వాహనాన్ని నడపడం, అదే పనిగా హారన్ మోగించడం, రాంగ్ రూట్లలో డ్రైవ్ చేయడం, విన్యాసాలు చేయడం వంటివి చేస్తే చట్ట ప్రకారము కేసులు నమోదు చేస్తామన్నారు.

## నేడు పనిచేయనున్న విద్యుత్ బిల్లుల కౌంటర్లు

సీటీఆర్ఐ(రాజమహేంద్రవరం సిటీ): జిల్లాలోని అన్ని విద్యుత్ రెవెన్యూ కార్యాలయాల్లోని విద్యుత్ బిల్లుల వసూలు కౌంటర్లు ఆదివారం పనిచేస్తాయని రాజమహేంద్రవరం సూపరింటెండింగ్ ఇంజినీర్ (ఏపీఈపీడీసీఎల్ ఆపరేషన్ సర్కిల్) టీవీఎస్ఎన్ మూర్తి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని బిల్లులను సకాలంలో చెల్లించాలన్నారు. రెవెన్యూ కార్యాలయాలతో పాటు ఏపీఈపీడీసీఎల్ సెక్షన్ ఆఫీస్ కలెక్షన్ కౌంటర్లు, ఏటీపీ సెంటర్లలో కూడా ఆదివారం విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చన్నారు.

## సదరన్ సైన్స్ ఫెయిర్‌కు రెండు ప్రాజెక్టులు ఎంపిక

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): రాష్ట్ర స్థాయి జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నుంచి జిల్లాకు చెందిన రెండు ప్రాజెక్టులు సదరన్ సైన్స్ ఫెయిర్‌కు ఎంపికయ్యాయి. జిల్లా సైన్స్ అధికారి జీవీఎస్.నెహ్రూ శనివారం ఈ విషయం తెలిపారు. వ్యక్తిగత విభాగంలో పందలపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి కేఎల్ఎస్.చైతన్య తయారు చేసిన 'లో కాస్ట్ వెంటిలేటర్ అంబుబ్యాగ్ ఎంపికైందన్నారు. గ్రూపు విభాగంలో రాజమహేంద్రవరం లాలా చెరువు మునిసిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల 10 వ తరగతి విద్యార్థులు పి.హరిప్రసాద్, ఎస్.ఆనంద్‌కుమార్‌లు ప్రదర్శించిన 'బ్లైండ్ సెన్సార్ గ్లాసెస్ ఎంపికైందన్నారు. విద్యార్థులు, గైడ్ టీచర్లను జిల్లా విద్యా శాఖాధికారి ఎస్.అబ్రహం, రాజమహేంద్రవరం డివిజన్ ఉప విద్యా శాఖాధికారి ఈడీవీఎస్.నారాయణ, అర్బన్ రేంజ్ డీఐ బి.దిలీప్ కుమార్, అర్బన్ ఎమ్ఈవో-2 రమారజని అభినందించారు.



సదరన్ సైన్స్ ఫెయిర్‌కు ఎంపికైన లోకాస్ట్ వెంటిలేటర్ అంశం

## ఒకటి నుంచి పెరిగిన పింఛన్ల పంపిణీ

రాజమహేంద్రవరం రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వైఎస్సార్ పింఛన్ కానుక కింద ప్రస్తుతం ఇస్తున్న రూ.2,750ను రూ.3 వేలకు పెంచినట్టు డీఆర్‌డీఏ-వైకేపీ ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్‌వీవీఎస్ మూర్తి శనివారం ప్రకటనలో తెలిపారు. పెరిగిన పింఛన్ల పంపిణీ ప్రజాప్రతినిధుల సమక్షంలో జనవరి ఒకటి నుంచి 8వ తేదీ వరకూ జిల్లాలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీల్లో జరుగుతుందన్నారు. రాష్ట్రస్థాయి పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని 3న కాకినాడలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభిస్తారని, అదే రోజు కలెక్టరేట్ కార్యాలయాల్లో జిల్లా స్థాయి కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి, మంత్రులు, కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యేలు పాల్గొంటారన్నారు. ప్రస్తుతం జిల్లాలో 18 రకాల పింఛన్లు 2,44,840 ఉన్నాయని, వాటికి రూ.67.57 కోట్లు పంపిణీ చేస్తున్నారన్నారు. వీటిలో 8 రకాల పింఛన్లను రూ.2,750 నుంచి రూ.3 వేలకు పెంచడం ద్వారా పంపిణీ సొమ్ము రూ.72.66 కోట్లకు పెరగనుందన్నారు. ప్రస్తుతం ఉన్న 2,44,840లకు అదనంగా ఆరునెలలకు ఒకసారి కొత్తగా మంజూరయ్యే పింఛన్లు సుమారు 10,000 వరకూ ఉన్నాయన్నారు. ప్రస్తుతం వెరిఫికేషన్ జరుగుతుందని, దీంతో పింఛన్లు 2,54,000కు చేరుకుని, వీటి పంపిణీ



నిమిత్తం రూ.75 కోట్లు వరకూ ఖర్చు అవుతుందన్నారు. నిడదవోలు అర్బన్‌లో జనవరి ఒకటో తేదీన, నిడదవోలు రూరల్, తాళ్లపూడి, గోకవరం, దేవరపల్లి మండలాల్లో రెండున, అనపర్తి, కడియం, సీతానగరాల్లో మూడున, పెరవలి, బిక్కవోలు, చాగల్లు, కొవ్వూరు రూరల్, కొవ్వూరు అర్బన్, రాజమహేంద్రవరం రూరల్, రాజమహేంద్రవరం అర్బన్, రాజానగరాల్లో నాలుగున, గోపాలపురం, రంగంపేటల్లో ఐదో తేదీన, కోరుకొండ, నల్లజర్ల, ఉండ్రాజవరం మండలాల్లో ఆరున పింఛన్ల పంపిణ జరుగుతుందన్నారు.

## 4 నుంచి గైట్‌లో చతుర్వేద మహాయాగం



చైతన్యరాజు

రాజానగరం: ప్రపంచ శాంతిని కోరుతూ గైట్ ఇంజినీరింగ్ కళాశాల క్యాంపస్‌లో జనవరి 4 నుంచి 8వ తేదీ వరకూ చతుర్వేద యాగం నిర్వహిస్తున్నామని చైతన్య విద్యాసంస్థల చైర్మన్ కేవీవీ సత్యనారాయణరాజు (చైతన్య రాజు) తెలిపారు. అలాగే ఆంధ్ర సారస్వత పరిషత్‌తో కలిసి 5, 6, 7 తేదీలలో అంతర్జాతీయ తెలుగు మహాసభలు నిర్వహించనున్నామన్నారు. నాలుగు వేదాలలో ఉన్న మంత్రాలను ఉచ్చారణ చేసి, చతుర్వేదాలలో ఉన్న విజ్ఞానాన్ని సామాన్యులకు కూడా అందించాలనే ఉద్దేశంతో చతుర్వేద యాగం నిర్వహిస్తున్నామన్నారు. యాగశాల ప్రాంగణంలో గోశాల, రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల నమూనాలను ఉత్సవ విగ్రహాలతో సహా ఏర్పాటుచేస్తామన్నారు. ఐదు రోజుల పాటు టీటీడీ ఆగమ పండితుల ఆధ్వర్యంలో వేంకటేశ్వరుని కల్యాణోత్సవాలు జరుగుతాయన్నారు. అలాగే తెలుగు భాష ఔన్నత్యాన్ని చాటి చెప్పేలా మూడు రోజుల తెలుగు మహాసభలు జరుగుతాయన్నారు. వీటికి ఐదు రాష్ట్రాల గవర్నర్లు, పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, సినీ, రాజకీయ రంగాల ప్రముఖులు హాజరవుతారని చైతన్యరాజు వివరించారు.

## 25 ఓపెన్ ఇసుక రీచ్‌లకు అనుమతులు

ప్రకాశం నగర్ (రాజమహేంద్రవరం): జిల్లా పరిధిలో గుర్తించిన 25 ఓపెన్ ఇసుక రీచ్‌లకు అనుమతులు జారీ చేయాలని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ చాంబర్‌లో శనివారం సాయంత్రం ఆమె ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ కొవ్వూరు డివిజన్ పరిధిలోని మూడు ఓపెన్ ఇసుక రీచ్‌ల కాలపరిమితి డిసెంబర్ 7, 27తో ముగిసిన దృష్ట్యా రాబోయే రెండు రోజుల్లో క్లియరెన్స్ ఇవ్వాలని ఆదేశించారు. జిల్లా కమిటీ ఆమోదం పొంది నూతనంగా ఈసీ దరఖాస్తు చేసుకున్న రాజమహేంద్రవరం డివిజన్‌లోని 4, కొవ్వూరు డివిజన్‌లోని 18 రీచ్‌లకు 15 రోజుల్లో క్లియరెన్స్ఇవ్వాలన్నారు. అక్రమంగా ఇసుక తవ్వకాలు జరిపే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. భద్రతా చర్యలలో భాగంగా బ్యారేజీ, వంతెన పరిసర ప్రాంతాల్లో 500 మీటర్ల వరకూ ఎటువంటి ఇసుక తవ్వకాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, ఆయా ప్రాంతాల్లో నియంత్రణ పద్ధతులు అమలు చేయాలన్నారు. జిల్లాలో కొత్తగా 5 ప్లస్ హెక్టార్ల ఇసుక రీచ్‌లను గుర్తించాలని, అందులో భాగంగా ప్రజాభిప్రాయ సేకరణ ప్రక్రియ చేపట్టి 15 రోజుల్లో కార్యాచరణ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్, కొవ్వూరు సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవత్సవ, ట్రైనీ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్, జిల్లా మైన్స్ అధికారి ఎం.సుబ్రహ్మణ్యం, ప్రతిమ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ప్రతినిధులు కల్యాణ్ కుమార్, రామకృష్ణ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మాధవీలత

# ప్రైవేటు బస్సు ఢీకొని వ్యక్తి దుర్మరణం

ఆలమూరు: జొన్నాడ – మండపేట రోడ్డులో కొత్తూరు సెంటర్ వద్ద జరిగిన ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఎస్సై ఎల్.శ్రీను నాయక్ కథనం ప్రకారం.. కాకినాడ జిల్లా గండేపల్లి మండలం నీలాద్రిరావుపేట గ్రామానికి చెందిన డ్రైవర్ నక్కా వీరన్న (29) వృత్తి పని మీద శనివారం ఉదయం తన బైక్‌పై కాకినాడ వెళుతున్నాడు. స్థానిక బ్లూ బెల్స్ కాన్వెంట్ వద్దకు వచ్చేసరికి వెనుక నుంచి అతి వేగంతో వస్తున్న కావేరీ ట్రావెల్స్ ప్రైవేటు బస్సు అతడిని బలంగా ఢీకొంది.

ఈ ప్రమాదంలో తల నుజ్జునుజ్జవడంతో వీరన్న అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మండపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

గోకవరం బస్టాండు దగ్గర, రాజమండ్రి-533104, ఫోన్ నెం.0883-2475681

### డిమాండు నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రికనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) కు లోబడి జారీచేయబడిన నోటీసు

ఋణగ్రహీతలు : 1) మెస్సర్స్ దుర్గ ఆఫ్‌సెట్ ప్రింటర్స్, ప్రొప్రైటర్ : వీరవనేని శ్రీ కృష్ణ (82107), 29-6-7, జయశ్రీ టాకీస్ రోడ్, రాజమండ్రి-533104. 2) మెస్సర్స్ దుర్గ ప్రింట్ ప్యాక్, ప్రొప్రైటర్ : వీరవనేని శ్రీలక్ష్మి (87620), రోడ్ నెం.15, ఆటో నగర్, రాజమండ్రి-533105

హామీదారులు : 1) బొప్పూడి భవాని శంకర్ ప్రసాద్, తండ్రి : శ్రీమన్నారాయణ, 15/546, ఎపిసిహెచ్‌బి కాలనీ, మచిలీపట్నం, కృష్ణా జిల్లా-521001.
2) కంటిపూడి శ్రీనివాస్, తండ్రి : రామ్మోహనరావు, 25-1-2, జయకృష్ణపురం, రాజమండ్రి, తూ॥గో॥జిల్లా.
3) శ్రీ రావిపాటి వివేకానంద, తండ్రి : లక్ష్మీనారాయణ చౌదరి, 25-3-6/1, జయకృష్ణపురం, రాజమండ్రి.
4) శ్రీ పిన్నింటి సాంబశివరావు, తండ్రి : శ్రీరాములు, 2-57-11, శంభు నగర్, రాజమండ్రి.

డిమాండ్ నోటీసు తేది : 21.10.2023

లోన్ పేరు మరియు అకౌంట్ నెం. : SSILON A/C NO: 32, SSILON A/C NO: 33, SSILON A/C NO: 36, SSILON A/C NO: 37

3) చెల్లించవలసిన బకాయి మొత్తము : తేది.13.10.2023 నాటికి చెల్లించవలసిన బకాయి SSILON A/C NO: 32 కు రూ.36,61,020/- (అక్షరాల ముప్పై ఆరు లక్షల అరవై ఒక్క వేల ఇరవై రూపాయలు మాత్రమే) మరియు SSILON A/C NO: 33 కు రూ.2,21,83,615/- (అక్షరాల రెండు కోట్ల ఇరవై ఒక్క లక్షల ఎనభై మూడు వేల ఆరు వందల పదిహేను రూపాయలు మాత్రమే) మరియు SSILON A/C NO: 36 కు రూ.4,10,86,901/- (అక్షరాల నాలుగు కోట్ల పది లక్షల ఎనభై ఆరు వేల తొమ్మిది వందల ఒక్క రూపాయలు మాత్రమే) మరియు SSILON A/C NO: 37 కు రూ.78,07,516/- (అక్షరాల డెబ్బై ఎనిమిది లక్షల ఏడు వేల ఐదు వందల పదహారు రూపాయలు మాత్రమే) మొత్తము బకాయి రూ.7,47,39,052/- (అక్షరాలా ఏడు కోట్ల నలభై ఏడు లక్షల ముప్పై తొమ్మిది వేల యాభై రెండు రూపాయలు మాత్రమే) తదుపరి వడ్డీ+ ఇతర ఖర్చులతో సహా కలిపి చెల్లించవలెను.

బ్యాంకునకు తనఖా ఉంచిన చరాస్తి మరియు స్థిరాస్తి వివరములు

షెడ్యూలు-సి : పార్ట్-1 : తనఖా ఉంచిన స్థిరాస్తి వివరములు :
తనఖా ఉంచబడిన ఆస్తి డాక్యుమెంట్ లో తెలిపిన ప్రకారం కంపెనీకి చెందిన స్టాకులు, ట్రేడ్‌లోని స్టాక్స్, ఇంకనూ రావలసినవి, వినియోగ స్టోర్స్, విడిభాగములుతో కలిపి ఉన్న మరియు తనఖా ఉంచబడిన చర ప్లాంటు & మిషనరీ మొదలగునవి.

షెడ్యూలు-బి : షెడ్యూలు ఆస్తుల వివరములు : ఐటమ్ నెం.1 : తూర్పు గోదావరి జిల్లా, రాజానగరం సబ్ రిజిస్ట్రీ కార్యాలయం పరిధిలో, రాజానగరం మండలం, పాలచర్ల గ్రామం, పాలచర్ల రెవిన్యూ, ఆర్ ఎస్ నెం.460/2 లో మొత్తము ఎకరా.6-54 సెంట్లు, తూర్పు వైపు ఎకరా.3-27 సెంట్లులో తూర్పులో దక్షిణం వైపు ఎకరా.0-52 సెంట్లు మరియు లేఅవుట్‌ను ఇంటి స్థలాలుగా మార్చగా, ప్లాట్ నెం.28 లో 1711.80 చ॥గ॥లు లేదా 1431.23 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం యొక్క డాక్యుమెంట్ నెం.3435/2012, తేది.16-04-2012 ప్రకారం యావత్తు ఆస్తి శ్రీ దుర్గ ప్రింట్ ప్యాక్, ప్రొప్రైటర్ : వీరవనేని శ్రీ లక్ష్మి, భర్త : శ్రీ కృష్ణ గారికి చెందినది.
హద్దులు : తూర్పు : 40 అ॥ల రోడ్-125.0 అ॥లు, దక్షిణం : 30 అ॥ల లేఅవుట్ రోడ్-122.6 అ॥లు, పడమర : 40 అ॥ల లేఅవుట్ రోడ్-125.0 అ॥లు, ఉత్తరం : ప్లాట్ నెం.26 స్థలం-124.0 అ॥లు.
ఈ హద్దులలో 1711.80 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం అన్ని ఈజుమెంటరీ హక్కులతో సహా.

ఐటమ్ నెం.2 : తూర్పు గోదావరి జిల్లా, రాజానగరం సబ్ రిజిస్ట్రీ కార్యాలయం పరిధిలో, రాజమండ్రి రూరల్ మండలం, కోలమూరు గ్రామ పంచాయితీ ఏరియా, కోలమూరు గ్రామం, జిరాయితీ మెరక ఆర్ ఎస్ నెం.564/1-ఎ లో మొత్తము ఎకరా.3.20 సెంట్లలో ఎకరా.1-02 సెంట్లు పద్ధ సీటీ పంపింగ్ పథకానికి అవసరమైన పరిధిని మినహాయించిన తరువాత పడమర వైపు ఇంటి ప్లాట్లుగా మార్చగా 252.45 చ॥గ॥లకు సమానమగు 237.6 చ॥మీ॥లు విస్తీర్ణం గల స్థలం ప్రస్తుత క్రాస్ ట్రయాంగిల్ బిట్ యొక్క డాక్యుమెంట్ నెం.9820/2006, తేది.18-10-2006 ప్రకారం యావత్తు ఆస్తి శ్రీ వీరవనేని శ్రీ కృష్ణ, తండ్రి : వృద్ధి సింగ్ గారికి చెందినది.
హద్దులు : తూర్పు : 40 అ॥ల రోడ్-125.0 అ॥లు, దక్షిణం : 30 అ॥ల లేఅవుట్ రోడ్-122.6 అ॥లు, పడమర : 40 అ॥ల లేఅవుట్ రోడ్-125.0 అ॥లు, ఉత్తరం : ప్లాట్ నెం.26 స్థలం-124.0 అ॥లు.
ఈ హద్దులలో 237.6 చ॥గ॥లు లేదా 198.65 చ॥మీ॥ల చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం అన్ని ఈజుమెంటరీ హక్కులతో సహా.

ఐటమ్ నెం.3 : తూర్పు గోదావరి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో, కోరుకొండ మండలం, గాదాల గ్రామ పంచాయితీ పరిధిలో, గాదాల గ్రామ తాలూకా జిరాయితీ మెట్ట ఆర్ ఎస్ నెం.465 లో మొత్తము ఎకరా.3.00 సెంట్ల భూమిలో ఎకరా.0-09 సెంట్లు కాలువ కోసం సేకరించగా మిగిలిన ఎకరా.2.91 సెంట్ల భూమిని ఇంటి ప్లాట్లుగా మార్చగా లేఅవుట్ ప్లాన్ ప్రకారం ప్లాట్ నెం.21 లో 300 చ॥గ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం యొక్క డాక్యుమెంట్ నెం.9139/2007, తేది.13-09-2007 ప్రకారం యావత్తు ఆస్తి శ్రీ వీరవనేని శ్రీ కృష్ణ, తండ్రి : వృద్ధి సింగ్ గారికి చెందినది. హద్దులు : తూర్పు : లేఅవుట్ ప్లాన్ ప్రకారం ప్లాట్ నెం.24 లో స్థలం-45.00 అ॥లు, దక్షిణం : లేఅవుట్ ప్లాన్ ప్రకారం ప్లాట్ నెం.22 లో స్థలం-60.00 అ॥లు, పడమర : లేఅవుట్ ప్లాన్ ప్రకారం 24 అ॥ల వెడల్పు రోడ్-45.00 అ॥లు, ఉత్తరం : లేఅవుట్ ప్లాన్ ప్రకారం 30 అ॥ల వెడల్పు రోడ్-60.00 అ॥లు
ఈ హద్దులలో 300 చ॥గ॥లు లేదా 250.83 చ॥మీ॥ల చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం అన్ని ఈజుమెంటరీ హక్కులతో సహా.

ఐటమ్ నెం.4 : తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం, రాజమండ్రి రూరల్ మండలం, కోలమూరు గ్రామ పంచాయితీ పరిధిలో, కోలమూరు గ్రామ తాలూకా జిరాయితీ మెరక ఆర్ ఎస్ నెం.458/2సి లో గల భూమి లేఅవుట్ ను ఇంటి ప్లాట్లుగా మార్చగా, లేఅవుట్ ప్లాన్ ప్రకారం ప్లాట్ నెం.18 లో 252.77 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం యొక్క డాక్యుమెంట్ నెం.5743/2006, తేది.16-06-2006 ప్రకారం యావత్తు ఆస్తి శ్రీ బొప్పూడి భవాని శంకర్ ప్రసాద్, తండ్రి : శ్రీమన్నారాయణ గారికి చెందినది.
హద్దులు : తూర్పు : లేఅవుట్ ప్లాన్ ప్రకారం ప్లాట్ నెం.19 లో స్థలం-65.00 అ॥లు, దక్షిణం : లేఅవుట్ ప్లాన్ ప్రకారం ప్లాట్ నెం.15 లో స్థలం-35.00 అ॥లు, పడమర : లేఅవుట్ ప్లాన్ ప్రకారం ప్లాట్ నెం.7 లో స్థలం-65.00 అ॥లు, ఉత్తరం : లేఅవుట్ ప్లాన్ ప్రకారం 25 అ॥ల వెడల్పు రోడ్-35.00 అ॥లు
ఈ హద్దులలో 252.77 చ॥గ॥లు లేదా 212.32 చ॥మీ॥ల చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం అన్ని ఈజుమెంటరీ హక్కులతో సహా.

ఐటమ్ నెం.5 : తూర్పు గోదావరి జిల్లా, రాజానగరం సబ్ రిజిస్ట్రీ కార్యాలయం పరిధిలో, రాజానగరం మండలం, పాలచర్ల పంచాయితీ బోర్డ్, పాలచర్ల రెవిన్యూ గ్రామ ఆర్ ఎస్ నెం.463/1, ఆర్ ఎస్ నెం.464/1 లో మొత్తము ఎకరా.5-07 సెంట్లు భూమి పంచాయితీ వారు ఆమోదించగా లేఅవుట్ ప్లాన్ నెం.17, తేది.15-07-1984 ప్రకారం ప్లాట్ నెం.10లో 300 చ॥గ॥లు, దక్షిణం వైపు 200 చ॥గ॥లు విస్తీర్ణం గల స్థలం యొక్క డాక్యుమెంట్ నెం.3679/2004, తేది.07-08-2004 ప్రకారం యావత్తు ఆస్తి శ్రీ కంటిపూడి శ్రీనివాస్, తండ్రి : రామమోహనరావు గారికి చెందినది. హద్దులు : తూర్పు : 30 అ॥ల రోడ్-30.0 అ॥లు, దక్షిణం : ప్లాట్ నెం.11 స్థలం-60.0 అ॥లు, పడమర : ప్లాట్ నెం.9 స్థలం-30.0 అ॥లు, ఉత్తరం : ఈశ్వర్ రామ్‌ప్రసాద్ గారి స్థలం-60.0 అ॥లు.
ఈ హద్దులలో 200 చ॥గ॥లు లేదా 167.22 చ॥మీ॥ల చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం అన్ని సౌకర్యాలు మరియు ఈజుమెంటరీ హక్కులతో సహా.

ఐటమ్ నెం.6 : తూర్పు గోదావరి జిల్లా, రాజానగరం సబ్ రిజిస్ట్రీ కార్యాలయం, రాజానగరం మండలం, పాలచర్ల గ్రామ పంచాయితీ, పాలచర్ల గ్రామ ఆర్ ఎస్ నెం.463/1, ఆర్ ఎస్ నెం.464/1 లో మొత్తము ఎకరా.5-07 సెంట్లు భూమి పంచాయితీ వారు ఆమోదించగా లేఅవుట్ ప్లాన్ నెం.17, తేది.15-07-1984 ప్రకారం ప్లాట్ నెం.7లో ఉత్తరం వైపున 300 చ॥గ॥లు విస్తీర్ణం గల స్థలం యొక్క డాక్యుమెంట్ నెం. 3667/2004, తేది.06-08-2004 ప్రకారం యావత్తు ఆస్తి శ్రీ రావిపాటి వివేకానంద, తండ్రి : లక్ష్మీనారాయణ చౌదరి గారికి చెందినది. హద్దులు : తూర్పు : 30 అ॥ల రోడ్-30.0 అ॥లు, దక్షిణం : నెమాని ఈశ్వర్ రామ్ ప్రసాద్ గారి స్థలం-60.0 అ॥లు, పడమర : ప్లాట్ నెం.8 స్థలం-30.0 అ॥లు, ఉత్తరం : ప్లాట్ నెం.6 లో స్థలం-60.0 అ॥లు.
ఈ హద్దులలో 200 చ॥గ॥లు లేదా 167.22 చ॥మీ॥ల చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం అన్ని సౌకర్యాలు మరియు ఈజుమెంటరీ హక్కులతో సహా.

ఐటమ్ నెం.7 : తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం, రాజమండ్రి రూరల్ మండలం మరియు పిడింగొయ్యి గ్రామ పంచాయితీ ఏరియా పరిధిలో, కవలగొయ్యి గ్రామ తాలూకా జిరాయితీ మెరక ఆర్ ఎస్ నెం.411/1 లో మొత్తము విస్తీర్ణం ఎకరా.6.00 సెంట్లు లో తూర్పు వైపు ఎకరా.2.05 సెంట్లు, ఆర్ ఎస్ నెం.411/6 లో మొత్తము ఎకరా.3.65 సెంట్లు, ఆర్ ఎస్ నెం. 481/1 లో మొత్తము ఎకరా.3.58 సెంట్లలో పడమర వైపు ఎకరా.1.35 సెంట్లు, ఆర్ ఎస్ నెం.481/2 లో మొత్తము ఎకరా.1.64 సెంట్లు, ఆర్ ఎస్ నెం.481/1 లో మొత్తము ఎకరా.2.57 సెంట్లలో పడమర దిశ ఎకరా.0.22 సెంట్లు, మొత్తము కలిపి ఎకరా.8.82 సెంట్లలో ఉత్తరం వైపు ఎకరా.4.41 సెంట్లలో పడమర వైపు భూమి మరియు ఇతరుల భూమిని మిక్స్ చేయగా మరియు లేఅవుట్ ప్లాన్ ప్రకారం ప్లాట్స్‌గా చేయగా ప్లాట్ నెం.7లో 400 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం యొక్క డాక్యుమెంట్ నెం.5202/2001, తేది.04-10-2001 ప్రకారం యావత్తు ఆస్తి శ్రీ పిన్నింటి సాంబశివరావు, తండ్రి : శ్రీరాములు గారికి చెందినది. హద్దులు : తూర్పు : 40 అ॥ల రోడ్-60.0 అ॥లు, దక్షిణం : 33 అ॥ల లేఅవుట్ రోడ్-60.0 అ॥లు, పడమర : ప్లాట్ నెం.8 స్థలం-60.0 అ॥లు, ఉత్తరం : ప్లాట్ నెం.6 లో స్థలం-60.0 అ॥లు.
ఈ హద్దులలో 400 చ॥గ॥లు లేదా 334.44 చ॥మీ॥ల చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం అన్ని సౌకర్యాలు మరియు ఈజుమెంటరీ హక్కులతో సహా.

ఆర్యాపురం కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, రాజమండ్రి మెయిన్ బ్రాంచ్ నందు తనఖా ఋణాన్ని పొందిన పైన పేర్కొన్న ఋణగ్రహీత యొక్క ఋణాలు సదుపాయం విఫలమైన కారణం చేత సంబంధిత ఋణగ్రహీతలు యొక్క పేరున ఉన్న ఆస్తులపై తనఖా ద్వారా బద్రపరుస్తున్నాము. పైన పేర్కొన్న ఋణగ్రహీతలు యొక్క తనఖా ఖాతా సక్రమంగా లేని కారణంతో తనఖా మంజూరు యొక్క షరతులు, నిబంధనలకు కట్టుబడి మరియు ఆర్‌బిఐ మార్గదర్శకాల చట్టం క్రింద NPA గా నిర్దేశించాము. SARFAESI Act 2002 ద్వారా జారీచేయబడిన నోటీసు లో ఉన్న చిరునామా అందుబాటులో లేకపోవడం వలన బట్వాడా చేయబడలేదు. డిమాండ్ నోటీసులను తిరస్కరించిన కారణం చేత ఋణగ్రహీతలు మొత్తం ఒప్పంద వడ్డీ రేటు, ఖర్చులు, ఛార్జీలు మొదలైన మొత్తాలు అన్ని భరిస్తూ ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 60 రోజులలోపు చెల్లించవలసి ఉంటుంది. లేని యెడల పైన పేర్కొన్న చట్టం క్రింద బ్యాంక్ బకాయిలను గ్రహిస్తూ చర్య తీసుకోవడానికి దిగువ సంతకందారు నిర్బంధించబడవచ్చు.

తేది : 28.12.2023
ప్రదేశం : రాజమండ్రి

సం/- అధీకృత అధికారి
ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

# రత్నగిరిపై ప్రగతి సిరులు

- సత్యదేవుని సన్నిధిలో కీలక మార్పులకు సాక్షిగా 2023
- పదేళ్ల తరువాత అనేక అభివృద్ధి పథకాలకు శ్రీకారం



సత్యదేవుని ఆలయం



ముత్తంగి వస్త్రాలంకరణలో సత్యదేవుడు, అమ్మవారు, శంకరులు

అన్నవరం: సత్యదేవుని సన్నిధిలో కీలక మార్పులకు 2023 సాక్షీభూతంగా నిలిచింది. అటు ఆధ్యాత్మికంగా, ఇటు నిర్మాణాల పరంగా చరిత్రలో నిలిచిపోయే మార్పులకు ఈ సంవత్సరమే శ్రీకారం చుట్టారు. గత పదేళ్లలో దేవస్థానంలో పెద్దగా చెప్పుకోదగిన నిర్మాణాలు లేవు. ఈ పరిస్థితుల్లో గత ఈఓ ఎస్ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ చొరవతో 2023లో అనేక నిర్మాణాలు రూపుదిద్దుకున్నాయి. వీటిలో కొన్ని పూర్తి కాగా, మరికొన్ని పనులు కొనసాగుతున్నాయి. ప్రస్తుత ఈఓ కె.రామచంద్రమోహన్ కూడా దేవస్థానం అభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటున్నారు. మధ్యలో నిలిచిపోయిన అనేక నిర్మాణ పనులు చురుకుగా జరిగేలా చూస్తున్నారు. ఫలితంగా ఈ కార్తిక మాసంలో సత్యదేవునికి రికార్డు స్థాయిలో రూ.20.60 కోట్ల ఆదాయం సమకూరింది. సుమారు రూ.30 కోట్లతో నిర్మాణం పూర్తి చేసుకున్న శివసదన్, డార్మెట్రీ, ఆదిశంకర మార్గ్, ఇతర నిర్మాణ పథకాలను డిప్యూటీ సీఎం, దేవదాయ, ధర్మదాయ శాఖా మంత్రి కొట్టు సత్యనారాయణ ఈ నెల 19న ప్రారంభించారు. దేవస్థానంలో ఇంత భారీ స్థాయిలో ప్రారంభోత్సవాలు జరగడం ఇదే ప్రథమం. అన్నవరం దేవస్థానంలో ఈ ఏడాది జరిగిన అభివృద్ధిపై అవలోకనం..

### అందుబాటులోకి శివసదన్ సత్రం

సత్యగిరిపై సుమారు రూ.20 కోట్లతో నిర్మించిన 135 గదుల శివసదన్ సత్రం ఈ ఏడాది నవంబర్ నుంచి భక్తులకు అందుబాటులోకి వచ్చింది. ఈ సత్రం నిర్మాణం 2018లో మొదలైంది. కరోనా ప్రభావంతో రెండేళ్లు, అది సృష్టించిన ఆర్థిక ఇబ్బందులతో మరో ఏడాది పనులు నెమ్మదించాయి. 2023 మార్చిలో దేవస్థానం ఈఓగా బాధ్యతలు స్వీకరించిన చంద్రశేఖర్ ఆజాద్ చొరవతో దీని నిర్మాణం పూర్తవడంతో భక్తుల వసతి సమస్య చాలా వరకూ పరిష్కారమైంది. ఈ సత్రం ద్వారా రోజుకు సుమారు రూ.2 లక్షల ఆదాయం వస్తోంది.

### డార్మెట్రీ రెడీ

దాత పెన్నాడ రాజామణి రూ.2 కోట్ల వ్యయంతో శ్రీ వనదుర్గ ఆలయం వద్ద నిర్మించిన మూడంతస్తుల యాత్రికుల విశ్రాంతి భవనం (డార్మెట్రీ) కూడా కార్తిక మాసంలోనే భక్తులకు అందుబాటులోకి వచ్చింది. దీనిని మెట్ల దారిన వచ్చే భక్తుల కోసం నిర్మించినప్పటికీ, వసతి గదులు లభ్యం కాని వారికి ఇది ఎంతో ఉపయోగపడుతోంది. ఇక్కడ సుమారు 1,500 మంది భక్తులు విశ్రాంతి తీసుకునే వీలుంది.

### రూ.4 కోట్లతో నమూనా ఆలయం

రూ.4 కోట్లతో నిర్మిస్తున్న సత్యదేవుని నమూనా ఆలయం పనులు ఈ ఏడాది ప్రారంభమై, చురుకుగా జరుగుతున్నాయి. విశాఖపట్నం నుంచి రాజమహేంద్రవరం వైపు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం జాతీయ రహదారిపై డిగ్రీ కళాశాల సమీపాన ఈ ఆలయం నిర్మిస్తున్నారు. ఇక్కడ సత్యదేవుడు, అనంతలక్ష్మీ సత్యవతీదేవి అమ్మవారు, శంకరుల ఉత్సవమూర్తుల దర్శనంతో పాటు సత్యదేవుని ప్రసాదం విక్రయాల కౌంటర్ కూడా ఏర్పాటు చేయనున్నారు. దీంతోపాటు విశ్రాంతి భవనాలు, టాయిలెట్ బ్లాక్‌లు, క్యాంటీన్ సదుపాయాలు కల్పిస్తున్నారు.

### ఆదిశంకర మార్గ్, ప్రకాష్ సదన్ ర్యాంపు

పాత సీఆర్ఓ కార్యాలయం వెనుక నుంచి రెండో ఘాట్ రోడ్డుకు కలుపుతూ నిర్మించిన ఆదిశంకర మార్గ్ భక్తులకు ఎంతో ఉపయోగపడింది. గత కార్తిక మాసంలో ఈ రోడ్డు మీదుగా వందలాది వాహనాలు కొండ దిగువకు వెళ్లడంతో రత్నగిరిపై ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం కలగలేదు. అదేవిధంగా ప్రకాష్ సదన్ పక్క నుంచి నిర్మించిన ర్యాంపు రోడ్డు ద్వారా వాహనాలు నేరుగా పశ్చిమ రాజగోపురం వైపు వెళ్లే అవకాశం కలిగింది. సత్యగిరి రోడ్డు పక్కన ఏర్పాటు చేసిన మల్టీ లెవెల్ పార్కింగ్ కూడా వందలాది వాహనాలను నిలిపేందుకు ఉపయోగపడింది. ఇవే కాకుండా కొండ దిగువన కళాశాల మైదానంలో భక్తుల విశ్రాంతి షెడ్లు, స్వామివారి ఆలయం వద్ద విశాలమైన క్యూ లైన్లు భక్తులకు ఎంతో సౌకర్యవంతంగా ఉన్నాయి.

రత్నగిరి 2023 రివైండ్

### ముత్తంగి సేవ.. నిజరూప దర్శనం

సత్యదేవుడు, అనంతలక్ష్మీ సత్యవతీదేవి అమ్మవారు, శంకరులకు ముత్యాలతో చేసిన వస్త్రాలతో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ముత్తంగి సేవను ఈ ఏడాదే ప్రారంభించారు. ఇది భక్తులకు మధురానుభూతిని కలిగిస్తోంది. అలాగే, ప్రతి గురువారం స్వామివారి నిజరూప దర్శనం కూడా భక్తులకు కన్నుల పండగే అవుతోంది.

### నాలుగు దేవతా ప్రతిరూపాలు

క్షీరసాగర మధనంలో ఉద్భవించిన నాలుగు దేవతా ప్రతిరూపాలు గంధపు చెట్టు, (గంధపు గిన్నె), లక్ష్మీదేవి (లక్ష్మీ హుండీ), కల్పవృక్షం, కామధేనువు రూపాలను సత్యదేవుని ఆలయం నలుదిక్కులా ఏర్పాటు చేశారు. వాటిని దర్శిస్తూ ప్రదక్షిణ చేసే వీలు కల్పించారు. ఈ ప్రదక్షిణ దర్శనం భక్తులకు చాలా సంతృప్తినివ్వడంతో పాటు ఆధ్యాత్మిక పరిమళాలను మరింతగా వెదజల్లుతోంది.

### మాడ వీధుల ప్రణాళిక

తిరుమల తరహాలో సత్యదేవుని ఆలయానికి కూడా నాలుగు వైపులా మాడ వీధుల నిర్మాణానికి ప్రణాళిక సిద్ధమైంది. సుమారు రూ.12 కోట్ల వ్యయం కానుండటంతో దేవస్థానం అధికారులు దీనిపై తర్జనభర్జన పడుతున్నారు. ఇది ఎప్పటికైనా పూర్తవుతుందనే విశ్వాసం అందరిలో వ్యక్తమవుతోంది.

### అమ్మవారికీ వజ్రకిరీటం

ప్రముఖ పారిశ్రామికవేత్త, దాత మట్టే సత్యప్రసాద్ దంపతులు సత్యదేవునికి ఏడాది క్రితం రూ.2 కోట్లతో వజ్రకిరీటం చేయించిన విషయం విదితమే. వారు ఈ ఏడాది అనంత లక్ష్మీ సత్యవతీదేవి అమ్మవారికి కూడా మరో రూ.2 కోట్లతో వజ్రకిరీటం చేయిస్తున్నారు. దీనిని మరో నెల రోజుల్లో అమ్మవారికి అలంకరించనున్నారు.

- కార్తిక పౌర్ణమి నాడు జరిగిన సత్యదేవుని గిరి ప్రదక్షిణలో 2 లక్షల మంది భక్తులు, సత్యదేవుని దర్శనానికి 1.5 లక్షల మంది భక్తులు తరలి వచ్చారు. ఆ రోజు అన్నవరాన్ని భక్తజన సునామీ ముంచెత్తింది.
- 30 వీఐపీ సత్రం స్థానంలో విశాలమైన విశ్రాంతి షెడ్డు భక్తులకు వరంగా నిలిచింది. ఇక్కడ శాశ్వత షెడ్డు నిర్మాణానికి ప్రణాళిక రూపుదిద్దుకుంది.
- కొత్త సంవత్సరంలో కూడా సత్యదేవుని సన్నిధిలో అనేక నిర్మాణాలు, సేవా కార్యక్రమాలు రూపుదిద్దుకోవాలని అందరూ ఆశిస్తున్నారు.

## రాష్ట్ర స్థాయి తైక్వాండోలో పతకాలు



రాష్ట్ర స్థాయి తైక్వాండోలో ఓవరాల్ చాంపియన్‌షిప్ సాధించిన ఉమ్మడి జిల్లా జట్టు

నాగమల్లితోట జంక్షన్ (కాకినాడ సిటీ): విజయవాడలోని ఏపీఎస్ ఆర్ఎంసీ హైస్కూల్‌లో శుక్ర, శనివారాల్లో జరిగిన 39వ రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా క్రీడాకారులు ఓవరాల్ చాంపియన్‌షిప్ సాధించారు. జూనియర్స్ విభాగంలో 18 బంగారు, 8 రజత, 8 కాంస్య పతకాలు అందుకున్నారు. తైక్వాండో సంఘ కార్యదర్శి బి.అర్జునరావు తెలిపారు. పతకాలు సాధించిన క్రీడాకారులను డీఎస్‌డీఓ శ్రీనివాస్ కుమార్, ఒలింపిక్ సంఘ అధ్యక్షుడు ద్వారంపూడి వీరభద్రారెడ్డి, కార్యదర్శి ఎలీషాబాబు, మాజీ ఒలింపిక్ సంఘ కార్యదర్శి పద్మనాభం అభినందించారు.

# చిరుధాన్యాలతో ఆరోగ్యకరమైన ఆహారం

- యువత ఆ దిశగా పరిశ్రమలు ఏర్పాటు చేయాలి
- 'నన్నయ' వీసీ ఆచార్య పద్మరాజు
- వర్సిటీలో చిరుధాన్యాలపై వర్క్‌షాప్



చిరుధాన్యాలతో చేసిన ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న వీసీలు ఆచార్య పద్మరాజు, డాక్టర్ జానకిరామ్ తదితరులు

రాజానగరం: యువత పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని, చిరుధాన్యాలతో నూతన ఆహార పదార్థాలు తయారు చేస్తూ, సమాజానికి ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య కె.పద్మరాజు అన్నారు. 'ఆరోగ్యం, వ్యవస్థాపకతకు చిరుధాన్యాలు' అనే అంశంపై 'నన్నయ' క్యాంపస్‌లోని కన్వెన్షన్ సెంటర్‌లో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యాన శనివారం వర్క్‌షాప్ నిర్వహించారు. గోదావరి రీజినల్ క్లస్టర్ గ్రూప్, డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం సహకారంతో 'అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం – 2023' సందర్భంగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వీసీ పద్మరాజు మాట్లాడుతూ, చిరుధాన్యాలు ఒకప్పుడు పేదవాడికి ఉండేవని, కానీ నేటి ఆధునిక కాలంలో అందరికీ ఆరోగ్యకరమైన ఆహారంగా అత్యంత ప్రాధాన్యం పొందుతున్నాయని అన్నారు. ఉద్యాన విశ్వవిద్యాలయం ఉప కులపతి డాక్టర్ తోలేటి జానకిరామ్ మాట్లాడుతూ, ప్రపంచంలో చిరుధాన్యాలను అత్యధికంగా ఉత్పత్తి చేస్తున్న దేశంగా భారత్ నిలిచిందన్నారు. ఆరోగ్యకరమైన జీవనానికి చిరుధాన్యాల అవసరం ఎంతో ఉందని చెప్పారు. జేఎన్‌టీయూకే ఉప కులపతి ఆచార్య జీవీఆర్ ప్రసాదరాజు మాట్లాడుతూ, గోదావరి రీజినల్ క్లస్టర్ గ్రూప్ ఆధ్వర్యాన పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. త్వరలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై సదస్సు నిర్వహిస్తామని తెలిపారు. కలవచర్ల కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) ప్రధానాధికారి డాక్టర్ జీవీఎస్ఆర్ నాయుడు మాట్లాడుతూ, చిరుధాన్యాల సాగుపై శిక్షణ కార్యక్రమాల ద్వారా రైతులకు అవసరమైన అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఐఐఎంఆర్ (హైదరాబాద్) డైరెక్టర్ డాక్టర్ సి.తారా సత్యవతి చిరుధాన్యాల అవసరం, ఆరోగ్యకరమైన అలవాట్ల గురించి ఆన్‌లైన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా వేదిక వద్ద చిరుధాన్యాలతో తయారు చేసిన ఆహార పదార్థాలతో కేవీకేలో శిక్షణ పొందిన మహిళలు స్టాల్స్ ఏర్పాటు చేశారు. బోటనీ విద్యార్థులు చిరుధాన్యాలతో వేసిన స్వాగతం ముగ్గు అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో 'నన్నయ' రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ పి.విజయనిర్మల తదితరులు పాల్గొన్నారు.